
హైదరాబాద్
23-8-2023
సంపుటి:08
సంచిక: 350
పేజీలు: 4
వెల: రూ.5/-
CEO & Editor : G. PRUDHVIRAJ
RNI NO: TELTEL/2016/73311
www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

# చందమామా.. చేర రామా!



- చంద్రయాన్- ప్రయోగంలో కీలక ఘట్టం నేడే
- జాబిల్లి దక్షిణ ధ్రువంపై అడుగు పెట్టనున్న ల్యాండర్ మాడ్యూల్
- సాయంత్రం 6.04 గంటలకు చంద్రుడి ఉపరితలంపై ల్యాండింగ్
- 'జయహో భారత్..జయహో ఇస్రో' అంటూ నినదిస్తున్న యువత

ప్రతిష్టాత్మక చంద్రయాన్–3 మిషన్‌లో భాగమైన ల్యాండర్ మాడ్యూల్ తన తుది గమ్యాన్ని నేడు ముద్దాడనుంది. ఈ ప్రయోగంలో అత్యంత కీలకమైన తుదిఘట్టం బుధవారం ఆవిష్కృతం కానుంది. చంద్రుడి దక్షిణధ్రువ ఉపరితలంపై ల్యాండర్ మాడ్యూల్ అడుగు పెట్టనుంది. బుధవారం సాయంత్రం 5.27 గంటలకు ఈ ప్రక్రియ ప్రారంభమవుతుంది. సరిగ్గా 6.04 గంటలకు జాబిల్లి ఉపరితలంపై ల్యాండర్‌ను సురక్షితంగా దించడానికి ఇస్రో సైంటిస్టులు ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈ అపూర్వ ఘట్టాన్ని బుధవారం సాయంత్రం 5.20 నుంచే ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించవచ్చు. ల్యాండర్ మాడ్యూల్ చందమామను చేరుకొనే అద్భుత దృశ్యాల కోసం దేశ ప్రజలు ఎంతో ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. 'జయహో భారత్.. జయహో ఇస్రో' అంటూ సోషల్ మీడియాలో యువత నినాదాల హోరు ఇప్పటికే మొదలయ్యింది. ప్రపంచ దేశాలు చంద్రయాన్–3 ప్రయోగంపై ప్రత్యేక ఆసక్తి ప్రదర్శిస్తున్నాయి.

–సూళ్లూరుపేట(తిరుపతి జిల్లా)

### ఇక మిగిలింది ల్యాండర్‌ను చంద్రుడి

ఉపరితలంపై క్షేమంగా దించడమే. ఇందుకోసం ఇస్రో శాస్త్రవేత్తలు అహర్నిశలూ శ్రమిస్తున్నారు. (ప్రస్తుతం చంద్రుడి ఉపరితలం నుంచి 25గి134 కిలోమీటర్ల ఎత్తులో కక్ష్యలో పరిభ్రమిస్తున్న ల్యాండర్ మాడ్యూల్‌ను సెకన్‌కు 1.68 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించేలా చేసి బుధవారం సాయంత్రం 6.04 గంటలకు సురక్షితంగా దించనున్నారు. ఇందులో ఆఖరి 17 నిమిషాలు అత్యంత కీలకం. దీన్ని '17 మినిట్స్ ఆఫ్ టెర్రర్' అని అభివర్ణిస్తున్నారంతే ఇదెంత ముఖ్యమో అర్థం చేసుకోవచ్చు. ఈ 17 నిమిషాల్లోనే ల్యాండర్ తనలోని ఇంజిన్లను తానే మండించుకుంటుంది. సరైన సమయంలో ఇంజిన్లను మండించడం, సరైన పరిమాణంలో ఇంధనాన్ని వాడుకోవడం చాలా కీలకం. ల్యాండర్ మాడ్యూల్‌లో నాలుగు థ్రస్టర్ ఇంజిన్లు ఉన్నాయి. చంద్రుడి ఉపరితలం నుంచి 30 కిలోమీటర్ల ఎత్తుకు చేరుకున్న తర్వాత వీటిని మండించడం ప్రారంభమవుతుంది. దాంతో ల్యాండర్ వేగం క్రమంగా తగ్గిపోతుంది. తనలోని సైంటిఫిక్ పరికరాలతో ల్యాండింగ్ సైట్‌ను ల్యాండర్ మాడ్యూల్ గుర్తిస్తుంది. అడ్డంకులు ఏవైనా ఉంటే గుర్తిస్తుంది. ల్యాండింగ్ సైట్ చదునుగా ఉంటే బుధవారం ల్యాండింగ్ అవుతుంది. లేదంటే వాయిదా పడే అవకాశం లేకపోలేదు.

మిగతా 3లో



# మైనంపల్లికి ప్రత్యామ్నాయం!

మర్రి రాజశేఖర్‌రెడ్డి , శంభీపూర్ రాజు

**మల్కాజిగిరి తెరమీదకు మర్రి,శంభీపూర్ రాజు తదితరుల పేర్లు**

**మైనంపల్లిపై వేటుకు రంగం సిద్ధం!**

హైదరాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ప్రకటన నేపథ్యంలో పలు నియోజకవర్గాల్లో వ్యక్తమవుతున్న అసంతృప్తిపై బీఆర్ఎస్ అధిష్టానం దృష్టి పెట్టింది. అలాంటి వారిపై కఠినంగానే వ్యవహరించాలని భావిస్తోంది. అసంతృప్తి, అసమ్మతి పేరిట పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ధిక్కార స్వరం వినిపిస్తే వేటు వేయడానికి కూడా వెనుకాడేది లేదన్న సంకేతాలను ఇస్తోంది. ఈ సమయంలో మల్కాజిగిరి శాసనసభ్యుడు మైనంపల్లి హన్మంతరావు మంగళవారం సైతం.. తన కుమారునికి మెదక్ టికెట్ విషయంలో తాను పార్టీ పై కాని, సీఎంపై కానీ ఎలాంటి వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేదని అంటూనే తనను ఎవరు టచ్ చేసినా వారిని వదిలే ప్రసక్తే లేదంటూ మాట్లాడడం, హైదరాబాద్ వెళ్లాక కార్యాచరణ ప్రకటిస్తానంటూ వ్యాఖ్యానించడాన్ని పార్టీ అధిష్టానం తీవ్రంగా పరిగణిస్తున్నట్టు తెలిసింది. మైనంపల్లికి వ్యతిరేకంగా ఇప్పటికే పలువురు పార్టీ నాయకులు గళం విప్పిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో మైనంపల్లిపై వేటుకు రంగం సిద్ధం చేయడం, అదే సమయంలో ఆయన స్థానంలో ప్రత్యామ్నాయం సంబంధిత అంశాలను కేసీఆర్ పరిశీలిస్తున్నట్లు పార్టీ వర్గాల సమాచారం. ఇక టికెట్లు రాక అసంతృప్తితో ఉన్న ఇతర నేతలను సాధ్యమైనంత వరకు

3లో



# నోరు జారి.. క్షమాపణ కోరి

**బుడబుక్కల వేషధారణను కించపరిచిన ఎంపీ అర్వింద్**

**తప్పును సరిదిద్దుకునేందుకు సారీ చెప్పిన బీజేపీ నేత**

**ఎవరికి ఓటు వేసినా బీజేపీకే పడుతుందని వ్యాఖ్య**

ఖలీల్‌వాడి ఆగస్టు 22: నిజామాబాద్ బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మరోమారు నోరు జారారు. నిత్యం వివాదాల్లో ఉండే ఆయన.. తాజాగా బుడబుక్కల కులాన్ని తక్కువ చేసి అవమానించారు. వారి వేషధారణను కించపరిచేలా మాట్లాడారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో అర్వింద్ మీడియాతో మాట్లాడుతూ.. బుడబుక్కల కులంపై నోరు పారేసుకున్నారు. వెంటనే తప్పును సరిదిద్దుకునేందుకు క్షమాపణ కోరారు. మంత్రి కేటీఆర్‌ను విమర్శించే క్రమంలో బుడుబుక్కల పదం వాడానని, ఆ కులాన్ని ఉద్దేశించి అనలేదని, కేటీఆర్ వేషధారణ అందుకు సరిగ్గా సరిపోతుందన్న ఉద్దేశంతోనే అన్నానని వివరణ ఇచ్చుకున్నారు. అర్వింద్‌కు మొదటి నుంచి నోటి దురుసు ఎక్కువే. ఐదురోజుల్లో పసుపుబోర్డు తెస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి మరీ రైతులను మోసం చేసిన ఘనత ఆయన సొంతం. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సహా బీఆర్ఎస్ ముఖ్య నాయకులపై అర్వింద్ తరచూ అవాకులు చెవాకులు పేలుతుంటారు. ఆ విమర్శలను గులాబీ నేతలు పెద్దగా పట్టించుకోకపోవడంతో దాడిని మరింత తీవ్రం చేస్తున్నారు. ఈ క్రమంలో ఓపిక నశించిన

మిగతా 3లో

# భవిష్యత్తు విభజనలపై మార్గదర్శకాలకే పరిమితం

- సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టికరణ
- రాజకీయ పరమైన అంశాల్లో ఎందుకు జోక్యం చేసుకోవాలని ప్రశ్న
- ఏపీ విభజనకు సంబంధించిన పిటిషన్లలో రాజ్యాంగపరమైన అంశాలు ఇమిడి ఉన్నాయని వెల్లడి

3లో

# లోకేశ్‌తో నాకు ప్రాణహాని

- నాపై పరువు నష్టం దావా అందుకే వేశారు
- మంగళగిరి కోర్టుకు వెళ్లి వచ్చే సమయంలో హతమార్చాలని కుట్ర
- ఇదే నా మరణ వాంగ్మూలం
- కంతేరులో హెరిటేజ్ పేరిట భూములు కొన్నది వాస్తవం కాదా?
- లోకేశ్‌కు తెలీకుండానే ఆయన తల్లి, భార్య భూములు కొన్నారా?
- వాళ్ల కుటుంబ సభ్యుల ఆస్తులతో లోకేశ్‌కు సంబంధం లేదా?
- మీడియాతో పోసాని కృష్ణమురళి




3లో

# అన్నం కాదు.. ఇసుక తింటున్నాడు



- ట్రాక్టరు ఇప్పుడు రూ.5 వేలు.. మా హయాంలో 1,500 మాత్రమే
- రూ.5,400 కోట్ల ఇసుకను దోచేశాడు.. పీల్చే గాలిపైనా పన్ను బాదేస్తాడు
- 1న జీతాలివ్వకుండా ఉద్యోగుల సంతోషానికి బాధ్యత తీసుకోవడమా?
- మేమొస్తే ఠంచనుగా జీతాలు.. పోలీసులకూ అండగా నిలుస్తాం
- జాబ్ కేలెండర్ పేరిట నిరుద్యోగులకు ఈ సీఎం మోసం
- మేమొచ్చాక 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలిచ్చి చూపిస్తాం
- సన్నబియ్యం సన్నాసిని గుడివాడలో కట్‌డ్రాయర్‌తో ఊరేగిస్తా
- పిల్ల సైకోకు భయాన్ని పరిచయం చేస్తా.. గన్నవరం సభలో లోకేశ్

విజయవాడ/గన్నవరం, సీఎం జగన్ రోజూ ఇసుక తిని బతుకుతున్నాడని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ ధ్వజమెత్తారు. ఒక్క ఇసుక ద్వారానే ఈ నాలుగేళ్లలో రూ.5,400 కోట్లు దోచుకున్నాడని విరుచుకుపడ్డారు. యువగళం పాదయాత్ర 191వ రోజున మంగళవారం కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం చిన అవుటుపల్లి వద్ద ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడారు. 'త్వరలో మీ ఇంటికి

మిగతా 3లో

# సంపాదకీయం

## సమర సన్నాహాలు

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎట్టకేలకు ప్రతిపక్ష పార్టీ సొంత గూటిలో సర్దుబాట్లతో సమరానికి సన్నద్ధమవుతున్నట్టుంది. పది నెలల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ పార్టీ ఆదివారం నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన తీరు చూస్తే అదే అనిపిస్తుంది. నిరుడు జాతీయ అధ్యక్షుడైన మల్లికార్జున ఖర్గే ఆచితూచి వ్యవహరిస్తూ, ఇన్నాళ్ళకు పార్టీలో అత్యున్నత విధాన నిర్ణాయక మండలి అయిన 'కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ' (సీడబ్ల్యూసీ)ని పునర్వ్యవస్థీకరించారు. సరికొత్త సీడబ్ల్యూసీపై గాంధీ కుటుంబ ముద్ర సుస్పష్టం. అయితే, ఒకపక్క విశ్వాసపాత్రులైన పాత కాపుల్ని కదిలించకుండానే, మరోపక్క కొత్త వారికీ, భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసేవారికీ, వివిధ సామాజిక వర్గాలకూ స్థానం కల్పించారు. ఇలా పార్టీలో నవనవోత్సాహాన్ని నింపేందుకు ప్రయత్నించడం స్వాగతనీయం. సోనియా కుటుంబానికి వీరవిధేయుడైనప్పటికీ, కేవలం డూడూబసవన్నలా ఖర్గే ఉండిపోలేదు. కొత్త కార్యవర్గంలో గాంధీ శిబిరం వారితో పాటు తన సొంత శిబిరం వారికీ చోటిచ్చారు. వివిధ సామాజిక వర్గాలకు చోటిస్తూ సమ తూకం సాధించడంతో ఈ కొత్త కార్యవర్గం రానున్న ఎన్నికల టీమ్ అని అర్థమవుతోంది. సోనియా అధ్యక్ష కాలంలోని 2020 సెప్టెంబర్ తర్వాత సీడబ్ల్యూసీ ప్రక్షాళన మళ్ళీ జరగడం ఇప్పుడే! అనేక విడతల చర్చల తర్వాత కొత్త కమిటీ కొలువు తీరింది. 39 మంది శాశ్వత సభ్యులు, 18 మంది శాశ్వత ఆహ్వానితులు, 14 మంది రాష్ట్ర ఇన్%--%ఛార్జ్‌లు, నలుగురు సంస్థాగత ఇన్%--%ఛార్జ్‌లు, మరో 9 మంది ప్రత్యేక ఆహ్వానితులు %--% ఇలా మొత్తం 84 మంది సభ్యులతో మునుపెన్నడూ లేనంతటి అతి పెద్ద సీడబ్ల్యూసీ ఇది. పాత, కొత్తల మేలు కలయికగా ఏర్పాటైన వర్కింగ్ కమిటీలో ప్రజా స్వామ్య స్ఫూర్తిని పెంచడం హర్షణీయం. రాజస్థాన్‌లో సొంత పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి 2020లో పార్టీ రాష్ట్ర అధ్యక్షపదవి, ఉప ముఖ్యమంత్రి పదవి పోగొట్టుకున్న సచిన్ పైలట్‌కు కార్యవర్గంలో స్థానమివ్వడం, అలాగే నిరుడు పార్టీ అంతర్గత ఎన్నికల్లో అధ్యక్ష పీఠానికి ఖర్గేతో పోటీపడిన శశి థరూర్‌కు సైతం చోటివ్వడం ఆశ్చర్యకరమే. అలాగే, పార్టీకి సోనియా నాయకత్వాన్ని ప్రశ్నించిన జి%--%23 బృందంలోని అసమ్మతి నేతల్లో భాగమైన ఆనంద్ శర్మ, ముకుల్ వాస్నిక్‌లను సైతం కొత్త సభ్యులుగా తీసుకోవడం గమనార్హం. ఇది అవసరమైన రాజకీయ చాణక్యమే. విభిన్న స్వరాలు వినిపించేవారిని సైతం విధాన నిర్ణయాలు తీసుకొనే వేదికలో భాగస్వాముల్ని చేయడం అంతర్గత ప్రజాస్వామ్యానికి సూచిక. 138 ఏళ్ళ సుదీర్ఘ చరిత్ర గల ఒక పార్టీ సమకాలీన చైతన్యశీల ప్రస్థానానికీ, పురోగతికీ దీర్ఘకాలంలో అది కీలకం కూడా! ముఖ్యంగా ఈ ఏడాది చివరి కల్లా మిజోరమ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎన్నికలున్న వేళ ఆ ప్రాంతాలకూ ప్రాముఖ్యం, ప్రాతినిధ్యం ఇస్తూ ఈ పునర్వ్యవస్థీకరణ సాగడం గమనార్హం. ఎన్నికలున్న రాజస్థాన్‌లో అసమ్మతి నేత సచిన్ పైలట్‌కూ, అలాగే ఛత్తీస్‌గఢ్‌లో బలమైన ఫ్యాక్షన్ నాయకుడూ, ఓబీసీ అయిన మంత్రి తామ్రధ్వజ్ సాహూకూ పార్టీ అత్యున్నత వేదికలో చోటివ్వడం తక్షణ ప్రయోజ నాలకు తప్పక పనికొస్తుంది. అలా చూస్తే, ఆలస్యమైనా ఖర్గే ఆలోచించి పావులు కదిపారనుకోవాలి. గత కమిటీలో ఒక్క ఓబీసీయే ఉంటే, ఈసారి ఆరుగురికి స్థానం దక్కడం, 9 మంది ఎస్సీలకూ, ఒక గిరిజన నేతకూ సీటివ్వడం... ఉదయ్‌పూర్ డిక్లరేషన్‌కూ, సామాజిక న్యాయానికీ కట్టుబడి ఉన్నామనే భావన కలిగించడానికీ కాంగ్రెస్‌కు ఉపకరిస్తుంది. అయితే, 15 మంది స్త్రీలకు స్థానం కల్పించినా, మహిళా సాధికారత మంత్రం పఠిస్తున్న పార్టీ ఈ సంఖ్యను మరింత పెంచుకోవడం అవసరం. నిజానికి, సీడబ్ల్యూసీలో 50 ఏళ్ళ లోపు వారు 50 శాతమైనా ఉండాలన్నది లక్ష్యమని కాంగ్రెస్ కొంతకాలంగా చెబుతోంది. గత ఏడాది మేలో ఉదయ్‌పూర్‌లో జరిగిన చింతన్ శిబిర్‌లో, ఈ ఏడాది ఫిబ్రవరిలో రాయ్‌పూర్‌లో సాగిన పార్టీ ప్లీనరీలో ఆ మేరకు సంకల్పం కూడా చెప్పుకుంది.

## ముదిరాజ్ లకు టికెట్ కేటాయించకుంటే బీఆర్ఎస్ కు ఓటమి తప్పదు ముదిరాజ్ లకు టికెట్ ప్రకటించకపోవడం అవమానకరం

**- తెలంగాణ ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ ముదిరాజ్**

**తొర్రూర్ సమ సమాజం:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అధికార బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ ప్రకటించిన జాబితాలో ఒక్క ముదిరాజ్ అభ్యర్థికి కూడా సీటు కేటాయించకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని ముదిరాజ్ యువజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కాగు నవీన్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రం లో ఆయన మాట్లాడుతూ ముదిరాజులను కేవలం ఓట్లు వేయడానికి ఉపయోగించుకుంటారా! చట్టసభలకు పంపే ఆలోచన ఏమాత్రం లేదా! అని ప్రశ్నించారు.? రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రకటించిన 119 నియోజకవర్గాలలో అన్నిచోట్ల ముదిరాజులు సంఖ్యాపరంగా బలంగా ఉన్నారని అన్నారు. ముదిరాజ్ లకు టికెట్ కేటాయించకుంటే బీఆర్ఎస్ కు వ్యతిరేకంగా ఓట్లు పడతాయని బీ ఆర్ ఎస్ కు ఓటమి తప్పదన్నారు. తెలంగాణలో 60 లక్షలకు పైగా జనాభా ఉన్న ముదిరాజులకు అధికార పార్టీ ఒక్క సీటు కూడా కేటాయించకపోవడం అది ముదిరాజ్ సామాజిక వర్గాన్ని అవమానించినట్టే భావించాల్సి వస్తుందని అన్నారు. ముదిరాజ్ లకు టికెట్ ప్రకటించకపోవడం అవమానకరం అన్నారు. ప్రభుత్వం ముదిరాజులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలోనూ విద్య ఉద్యోగ రాజకీయపరంగా ప్రోత్సహించడంలోనూ ఏమాత్రం ఆసక్తి చూపడం లేదని విమర్శించారు ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయం పథకాలలోనూ అది తేటతెల్లమైందని అన్నారు ఇప్పటికైనా అధికార పార్టీ అధిష్టానం పునరాలోచన చేసుకొని అసెంబ్లీ ఎన్నికల్లో ముదిరాజులకు టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.



## అసమాన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ ఆశయ సాధనకు కృషి చేద్దాం

**యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య.**

**తొర్రూరులో వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో షోయబ్ ఉల్లాఖాన్ 75వ వర్ధంతి సభ.**

**తొర్రూరు సమ సమాజం:** స్వతంత్ర భారత దేశంలో పత్రికా స్వేచ్ఛ కోసం ప్రాణాలు వదిలిన తొలి తరం కలం వీరుడు షోయబ్ ఉల్లా ఖాన్ ఆశయ సాధనకు కృషి చేయాలని యునైటెడ్ జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కో-కన్వీనర్ కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనం సమీపంలో అమరవీరుల స్థూపం వద్ద నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అక్షర సమరం చేసిన కలం కార్మికుడు షోయబ్ ఉల్లాఖాన్ 75వ వర్ధంతి సందర్భంగా తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ సమాజం కోసం అణగారిన వర్గాల ప్రజల కోసం ఏదో చేయాలన్న తపనతో జాతీయోద్యమ స్ఫూర్తితో జర్నలిజాన్ని వృత్తిగా ఎంచుకొని సమసమాజ స్థాపన కోసం అక్షర ఆయుధంతో పోరాడిన కలం యోధుడు షోయబ్ ఉల్లాఖాన్ అని కొనియాడారు. మొదట షోయబ్ 'తేజ్ 'అనే ఉర్దూ పత్రికలో ఉప సంపాదకుడిగా చేరి, నిరంకుశ నిజాం ప్రభుత్వానికి తాబేదార్లయిన రజాకార్ల దౌర్జన్యాలు, అరాచకాలను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ వార్తలనే అస్త్రాలను చేసే సంధించిన కలంకార్మికుడని అన్నారు. ప్రజా సమస్యలపై పాలకులను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెచ్చే ప్రయత్నం చేస్తున్న క్రమంలో నిజాం ప్రభుత్వం కక్షగట్టి 'తేజ్' పత్రికను నిషేధించడంతో ఆ తర్వాత మందుముల నర్సింగరావు ఆధ్వర్యంలో వెలువడుతున్న 'రయ్యత్' అనే ఉర్దూ దినపత్రికలో చేరి.. పాలకవర్గాల దౌర్జన్యాలను, దోపిడీని చీల్చి చెండాడాడని అన్నారు. కొంత కాలానికి నిజాం ప్రభుత్వం 'రయ్యత్' పత్రికను కూడా మూసి వేయించిందని తెలిపారు. షోయబ్ ఉల్లా ఖాన్ సతీమణి, తల్లి ఆభరణాలు అమ్మి 'ఇమ్రోజ్' అనే ఉర్దూ పత్రికను ప్రారంభించాడని అన్నారు. 'ఇమ్రోజ్' దినపత్రిక తొలి సంచిక 1947 నవంబరు 1 వ తేదీన వెలువడిందని. నిజాం సంస్థానాన్ని ఇండియన్ యూనియన్ లో విలీనం చేయాల్సిందేనని ఖరాఖండిగా చెబుతూ సంపాదకీయాలు రాసిన దీశాలి షోయబ్ అది అన్నారు. విశాల దేశ ప్రయోజనాల దృష్ట్యా విలీనం తప్పనిసరి అని పేర్కొన్న నికార్సైన జర్నలిస్టు షోయబ్ ఉల్లాఖాన్ అని అన్నారు. నిండా 30 ఏళ్లు కూడా నిండని యువ జర్నలిస్టు నిజాం నిరంకుషానికి ఎదురుగా నిలబడి కథనాలు రాసినందుకు ఆ కథనాలు రాసిన తన కుడిచేయిని నరికి వేసి రజాకార్లు హత్య చేశారని అన్నారు. 1948 ఆగస్టు 21వ తేదిన కాచిగూడ రైల్వే స్టేషను రోడ్ లో నడిచి వెళ్తుండగా రజాకారు ముష్కరులు వార్తలు రాసే షోయబ్ ఉల్లా ఖాన్ కుడి అరచేతిని ముష్కరులు నరికేశారని... 1948 ఆగస్టు 22 న తెల్లవారుజామున షోయబ్ తుది శ్వాస విడిచాడని... నిజాం సర్కార్ షోయబ్ ఉల్లాఖాన్ అంతిమయాత్రను నిషేధించిందని... అంతిమ యాత్ర కూడా పోలీసు బందూకుల మధ్య జరిగిందని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం అక్షరాన్ని ఆయుధంగా చేసి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన షోయబుల్లాఖాన్ ను ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కథనాలు రాయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు వర్కింగ్ జర్నలిస్టులు పల్లె యాకాంతం, గట్టు కిరణ్, చేను రామకృష్ణ, వేర్పుల మహేష్, అంకం సురేష్, దుర్సోజు వీరాంజనేయులు, గంగారపు మధు, కిషన్ చారి, గూడెల్లి యాకన్న, పున్న%శీ% సారయ్య, రెడ్డబోయిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## 4వ సారి ఏమ్మెల్యే ప్రకాష్ గౌడ్అన్నానే

**లైబ్రరీ ఇంచార్జి.పచ్చ.శ్రీనివాస్**

**రాజేంద్ర నగర్ ,సమ సమాజం:** రాజేంద్రనగర్ బి.ఆర్.ఎస్పార్టీ టికెట్ మళ్ళీ ప్రకాష్ గౌడ్ కీ కేటాయించినందుకు ఏమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలుపుతున్న నాయకులు కార్యకర్తలు..మైలార్‌దేవ్‌పల్లి లోని ఎమ్ ఎల్ ఎ నివాసం లో పలువూరు నాయకులు కార్యకర్తలు పాల్గోని శాలువాతో ,పులబుకే తో సన్మంచి కృతజ్ఞతలు తెలిపారు ఇందులో బంగాంగ రాజేంద్రనగర్ కార్పొరేటర్ అర్చన జయప్రకాష్ ,లైబ్రరీ ఇంచార్జి.పచ్చ.శ్రీనివాస్. ,హనుమాన్ నగర్ ఇంచార్జి నారాయణ స్వామి సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## తెలంగాణా ముఖ్యమంత్రి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన బస్వాపురం గ్రామ కాంగ్రెస్%ఌ%బీజేపీ నాయకులు, కార్యకర్తలు


**యాదాద్రి, సమ సమాజం:** భువనగిరి నియోజకవర్గం భువనగిరి మండలం బస్వాపురం గ్రామం నుండి సుమారు 50 మంది కాంగ్రెస్%ఌ%బీజేపీ నాయకులు కార్యకర్తలు ఈరోజు భువనగిరి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భువనగిరి ఎంపీపీ నరాల నిర్మల-వెంకటస్వామి యాదవ్ %ఌ%జిల్లా గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ గారి సమక్షంలో బస్వాపురం గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మచ్చ కాశీనాథ్ అధ్వర్యంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. భువనగిరి నియోజకకర్గం లో ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి మరియు తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై ఈరోజు బిఆర్ఎస్ పార్టీలో చేరాం అని మచ్చ కాశీనాథ్,పార్టీలో చేరిన ఉడుత నరేష్,ఏశాల రాజు,రాసాల వెములేష్,అన్నంపట్ల యాదగిరి, బోధాసు రమేష్, రాసాల కొమురయ్య,పాముల యాదయ్య,దూసరి విజయ్,తదితరులు తెలియజేశారు.రాబోయే సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో పైళ్ళ శేఖర్ రెడ్డి సార్ ని అఖండ మెజారిటీతో గెలిపిస్తాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బీరు మల్లయ్య,మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,కార్యదర్శి ఓం ప్రకాశ్,యువనాయకులు జడల యాశీల్ గౌడ్,మాజీ ఎంపీపీ కేశవపట్నం రమేష్,గ్రామశాఖ అధ్యక్షులు ఉడుత రామచంద్రయ్య,సర్పంచ్ కస్తూరి మంజుల-శ్రీశైలం,మదర్ డైరీ డైరెక్టర్ కస్తూరి పాండు,మహిళ మండలి అధ్యక్షురాలు దుర్గపతి చంద్రమ్మ,కార్యదర్శి మర్రి వెంకటేష్,చెరువు చైర్మన్ ఉడుత శ్రీశైలం,రాసాల శ్రీశైలం,మాజీ సర్పంచ్ మచ్చ కృష్ణ,దూసరి కృష్ణ,పులి లక్ష్మినర్సయ్య,మచ్చ బిక్షపతి,మచ్చ వెంకట్ నర్సు,యూత్ అధ్యక్షులు సామల వినయ్ కుమార్,కార్యదర్శి ఉడుత నవీన్ కుమార్,ఉడుత వెంకటేష్,ఉడుత రాజయ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## వామపక్ష సామాజిక శక్తులతో సిపిఐ, సిపిఎం కలిసి రావాలి.

**యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు.**

**శేరిలింగంపల్లి, సమ సమాజం:** ఎన్నో ఆశలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ సామాజిక తెలంగాణ గా ఏర్పడాలని సబ్బండ వర్గాలు కాంక్షించాయని ఉమ్మడి రాష్ట్రంలో అగ్రవర్ణ ఆధిపత్య పార్టీలు ఏ రకమైన పాలన సాగించాయో అదే తరహా పాలన నేడు తెలంగాణ లో కొనసాగుతున్న దని దీనికి మరింత బలపరిచే విధంగా నిన్న ఆగష్టు 21 వ తేదీన బి ఆర్ యస్ అధినేత కేసీఆర్ రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన తీరు అందులో అగ్రవర్ణ ఆధిపత్య కులాల కే 58 మంది ని ప్రకటించటం,60'/, ఉన్న బిసి లకు 23 సీట్లు మిగిలిన 30 స్థానాలు యసి , యస్ టి లకు రిజర్వ్ అని ఈ రకంగా బిసి సమాజానికి బి ఆర్ యస్ మొండి చేయి చూపటం బిసి సమాజం ఆలోచన చేయాలని యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు నిచ్చారు మంగళవారం యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యాలయం ఓంకార్ భవన్ హైదరాబాదు లో యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర కమిటీ సభ్యులు మైదం శెట్టి రమేష్ అధ్యక్షతన జరిగిన నిర్ణయం లను అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాష్ట్ర కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారుఈ సందర్భంగా యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవిమాట్లాడుతూ సిపిఐ, సిపిఎం పార్టీలు కేసీఆర్ పిలిచి సీట్లు ఇస్తారని వేయి కళ్ళతో ఎదురు చూసారని కానీ కేసీఆర్ సిపిఐ ,సిపిఎం లకు మొండి చేయి చూపించాడని దీని తో సిపిఐ, సిపిఎం లు గతాన్ని గురించి ఆత్మ పరిశీలన చేసుకోవాలి. కమ్యూనిస్టు, వామపక్ష పార్టీలే కాదు ఈ రాష్ట్రంలో ప్రజా పునాది కలిగిన వామపక్ష,కమ్యూనిస్టు పార్టీలు ఉన్నాయి. యంసిపిఐ(యు) పార్టీ ఏ బూర్జువా భూస్వామ్య పాలక వర్గం తో ఏ నాడు ఎన్నికల లో కలిసి పోటీ చేయలేదు.మతోన్మాద బిజెపి దాని ప్రజా వ్యతిరేక పాలన కు వామపక్ష, కమ్యూనిస్టు శక్తులు,సామాజిక శక్తులు ఐక్యం అయి చేసే పోరాటాలు మాత్రమే బిజెపి ఇతర దోపిడీ,పాలక వర్గ పార్టీల కు వ్యతిరేకంగా ప్రత్యామ్నాయం ఏర్పాటు అవుతుందని ఈ విధానం ను ఈ 14 సంవత్సరాల గుణపాఠం తో నైనా వామపక్ష,సామాజిక లతో కలిసి ప్రయాణం చేసే విధంగా కలిసి రావాలి అని యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ సిపిఐ, సిపిఎం పార్టీలకు లేఖ వ్రాశామని అన్నారు.కమ్యూనిష్టు, అంబేద్కర్ శక్తులను ఐక్యం చేయుటకు యంసిపిఐ(యు) శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నదని మిగితా వామపక్ష సామాజిక శక్తులు కలిసి రావాలి అని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్స్ వనం సుధాకర్, కుంభం సుకన్య,వసుకుల మట్టయ్య, గోనె కుమారస్వామి, పెద్దారపు రమేష్, యస్ కె నజీర్, వడ్తీయ తుకారాం నాయక్, రాష్ట్ర కమిటీ సభ్యులు పరికిరాల భూమయ్య, నీల రవీందర్,తాంద్ర కళావతి, టి. అనీల్ కుమార్,మేత్రి రాజశేఖర్,గడ్డం నాగార్జున,మాలోతు జబ్బార్ నాయక్, నర్రా ప్రతాప్, గాదె మల్లేశం, కంచే వెంకన్న, పి.భగ్యమ్మ,వసుకుల సైదక్క,మాస్ సావిత్రి, వసుకుల గోపి, పోతుగంటి కాశి, తదితరులు పాల్గొన్నారు.



# అన్నం కాదు.. ఇసుక తింటున్నాడు

(మొదటి పేజీ తరువాయి)

వలంటీరు వస్తాడు. ఓ గొట్టం తెచ్చి ఊదమంటాడు. మీరు పొరపాటున ఊదితే అంతే సంగతులు. అమ్మో రోజూ ఇంత గాలి పీలిస్తున్నారా.. అంటూ పన్ను బాదేస్తాడు సైకో జగన్' అని ఎద్దేవాచేశారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్ని పథకాలను పక్కన పెట్టి బాదుడే బాదుడు పథకాన్ని మాత్రం చక్కగా అమలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. జగన్ అంత పిరికివాడిని తానెక్కడా చూడలేదన్నారు. 'నాడు జగన్ పాదయాత్ర చేస్తున్నప్పుడు పోలీసులతో భద్రత కల్పించి మరీ సహకరించాం. నేడు నా పాదయాత్రకు అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తున్నారు. సహకరిస్తే పాదయాత్ర.. అడ్డుకుంటే దండయాత్ర అని మొదటి నుంచీ చెబుతున్నాను. ఇది ఎన్టీఆర్ గొంతు.. ఆపేవాడు పుట్టలేదు.. పుట్టడు. భయం మా బ్లడ్‌లోనే లేదు' అని స్పష్టం చేశారు.

### జనానికి క్విజ్..

సభకు వచ్చిన ప్రజలకు లోకేశ్ ఓ క్విజ్ పెట్టారు. జగన్ రోజూ ఏం తింటాడని ప్రశ్నించి.. మూడు ఆప్షన్లు ఇచ్చారు. ఒకటి.. బిర్యానీ, రెండు.. అన్నం, మూడో ఆప్షన్ ఇసుక అని చెప్పి.. ఏది సరైన సమాధానమో చెప్పాలని ప్రజలను కోరారు. ఇసుక అంటూ సభకు హాజరైన జనం ముక్తకంఠంతో చెప్పడంతో.. 'ఔను.. సరైన సమాధానం చెప్పారు.. జగన్ రోజూ ఇసుక తినే బతుకుతున్నాడు. టీడీపీ హయాంలో ట్రాక్టర్ ఇసుక రూ.1,500 ఉంటే ఇప్పుడు అదే ఇసుక రూ.5 వేలు పలుకుతోందన్నారు. రోజుకు రూ.3 కోట్లు, నెలకు రూ.90 కోట్లు, ఐదేళ్లలో రూ.5,400 కోట్లు ఇసుక ద్వారా కొల్లగొట్టేందుకు జగన్ సిద్ధమయ్యారు. టీడీపీ అధికారంలోకి రాగానే ఇసుక ధరలను తగ్గించి భవన నిర్మాణ కార్మికులను ఆదుకుంటాం' అని స్పష్టం చేశారు. ఇంకా ఏమన్నారంటే..

### ఇదీ జగన్ కాలినొప్పి కథ

నేను పాదయాత్ర చేస్తే జగన్‌కు కాలి నొప్పి వచ్చిందంట. మన పాదయాత్రకు వీక్లీ ఆఫ్ లేదు. జగన్‌లా వారానికి మూడ్రోజులు కోర్టు పేరుతో సెలవు లేదు. కానీ జగన్‌కు ఎందుకు కాలి నొప్పి వచ్చింది? ఆరా తీస్తే.. మొన్న తాడేపల్లి ప్యాలెస్ బ్రోకర్ సజ్జలను పిలిచిన జగన్ టీవీ పెట్టమన్నాడంట. టీవీ పెట్టగానే ఏ చానల్లో చూసినా యువగళంలో జనం ప్రభంజనంలా కనిపిస్తుంటే చూసి తట్టుకోలేక కింద ఉన్న ఫ్లవర్‌వాజ్‌ను గట్టిగా తన్నాడంట. దీంతో కాలికి గాయమై డాక్టర్ దగ్గరకు వెళితే ఆయన అన్ని టెస్టులు చేసి చిన్న దెబ్బే అంతా బాగానే ఉందన్నాడంట. జగన్ మాత్రం.. నాకు నొప్పిగా ఉంటే ఏమీ లేదంటారు ఏమిటని అడిగాడంట. దానికి డాక్టర్ సమాధానమిస్తూ... మీరు ఎన్నికల్లో మాట తప్పను మడమ తిప్పను అన్నారు. కానీ ఇప్పుడు రోజూ మడమ తిప్పుతూనే ఉన్నారు. ఆ నొప్పి ఆ మడమ తిప్పడం వల్లే వచ్చిందని తేల్చాడంట! జగన్ పాలనలో 11 వరుస విపత్తులు వస్తే ప్యాలెస్ దాటి బయటకు రాలేదు.

### భూమన కర్రరెడ్డి..

తిరుమల నడక దారిలో చిన్నారి లక్షితపై చిరుత దాడి చేసి చంపేస్తే, నడక దారి మూసేస్తానంటాడు ఈ సైకో. చిన్నారి లక్షిత ప్రాణానికి రూ.10 లక్షలు రేటు కడితే మరో సైకో లక్షిత తల్లిదండ్రులే ఆ చిన్నారిని చంపేశారంటాడు. భక్తులకు టీడీపీ చైర్మన్ భూమన కర్ర రెడ్డి (కరుణాకరరెడ్డి) కర్రలు ఇస్తాడంట! తాడేపల్లి కొంపలో ఓ పులిని వదిలిపెడతా.. సైకో జగన్‌కు ఓ కర్ర ఇచ్చి ఆ పులిని తరమమని అడుగుతున్నా. ఓకేనా భూమన కర్రరెడ్డీ! కర్రలు ఇవ్వాల్సింది భక్తులకు కాదు. రాష్ట్రంలో ఉన్న ప్రజలకు. ప్రతి ఇంటికీ ఒక కర్ర ఇవ్వాలి. వైసీపీ పిచ్చి కుక్కలు వస్తే లాగి రెండు పీకడానికి!

నిన్న ఉద్యోగ సంఘాల సమావేశానికి వెళ్లిన జగన్.. మీ సంతోషం, మీ భవిష్యత్ నా బాధ్యత అన్నాడు. నేను ఆయన్ను ఒక్కటే అడుగుతున్నా.. ముందు ఒకటో తేదీన జీతాలు ఇవ్వు. ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా సీపీఎస్ రద్దు చేయి. ఆ తర్వాత వారి సంతోషానికి.. భవిష్యత్‌కు బాధ్యత తీసుకుందువు! పోలీసులకు రావలసిన అలవెన్సులూ కట్ చేశారు. టీడీపీ అధికారంలోకి రాగానే మొదటి 100 రోజుల్లోనే పోలీసుల అలవెన్సులకు సంబంధించిన జీవో 79 రద్దు చేస్తాం. జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా అమలు చేస్తున్నాడు. కరెంటు చార్జీలు 9 సార్లు పెంచాడు. ఓ యువకుడు నెలంతా 18 యూనిట్లు కాలిస్తే కరెంటు చార్జీ రూ.75 వచ్చింది. దానికి అదనంగా ట్రూప్ అప్ చార్జీలు రూ.102, ఎఫ్‌పీపీ చార్జీలు రూ.175 కలిపి మొత్తం రూ.365 బాదేశాడు. అధికారంలోకి వచ్చాక 3 దఫాలు ఆర్టీసీ చార్జీలు పెంచాడు. పెట్రో ధరలు, నిత్యావసరాల ధరలు అన్నీ పెంచుతూ పోతున్నాడు. బటన్ నొక్కుడులో జగన్ కటింగ్ అండ్ ఫిటింగ్ మాస్టర్. బ్లూ బటన్ నొక్కగానే మీ ఖాతాలోకి రూ.10 వస్తాయి. రెడ్ బటన్ నొక్కగానే రూ.100 కట్ అవుతాయి. సంపూర్ణ మద్యపాన నిషేధం చేసి ఓట్లు అడుగుతానన్న జగన్ ఇప్పుడు మద్యం షాపులను తాకట్టు పెట్టి డబ్బులు లాగేశాడు. ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతాడు? నా పాదయాత్రలో అన్ని వర్గాలు ముఖ్యంగా మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు చూశాను. మేం అధికారంలోకి రాగానే వారికి అండగా నిలుస్తా. జగన్ నిరుద్యోగులను మోసం చేశాడు. రాష్ట్రంలో 93.2 శాతం రైతులు అప్పుల్లో కూరుకుపోయారు. వారి మోటార్లకు మీటర్లు పెడుతూ రైతుల కంటి మీద కునుకు లేకుండా చేసిన జగన్ తాను మాత్రం తాడేపల్లి ప్యాలెసలో హాయిగా నిద్రపోతున్నాడు. మేం రాగానే మోటార్లకు పెట్టిన మీటర్లు పీకించేస్తాం. అన్నదాతా సుఖీభవ ద్వారా ఏటా ప్రతి రైతుకు రూ.20 వేలు ఇస్తాం.

### బీసీ సోదరులకూ కష్టాలు

బీసీ సోదరులకూ వైసీపీ హయాంలో కష్టాలు తప్పడం లేదు. మేం వచ్చిన ఏడాదికే బీసీలకు ప్రత్యేక చట్టం తెస్తాం. డాక్టర్ సుధాకర్ నుంచి ఎందరో దళితులను ఈ ప్రభుత్వం చంపేసింది. దళితులు న్యాయం అడిగితే పోలీసులే నోట్లో మూత్రం పోస్తే.. ఈ రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. మేం వచ్చిన వెంటనే దళితుల రక్షణ బాధ్యత తీసుకుంటాం. వారికి ఆపేసిన 27 సంక్షేమ పథకాలను పునరుద్ధరిస్తాం. ఇస్లాంలో ఆత్మహత్య చేసుకోవడం పాపం. కానీ వైసీపీ హయాంలో ఎందరో ముస్లింలు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి తీసుకొచ్చారు. టీడీపీ మైనారిటీలకు ఎంతో గౌరవం కల్పించింది. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో మైనారిటీల రక్షణకు చట్టం తెస్తాం.

### కుక్కలు మొరుగుతున్నాయ్!

కృష్ణా జిల్లా వైసీపీ నాయకులను చూస్తే జాలేస్తుంది. మిగిలిన జిల్లాల్లో నేను పాదయాత్ర ముగించుకుని వెళ్లిన తర్వాత వైసీపీ కుక్కలు మొరిగేవి. కానీ ఈ జిల్లాలో నేను అడుగు పెట్టకముందే మొరగడం మొదలు పెట్టాయి. తల్లిలాంటి అమరావతిని చంపేస్తే మాట్లాడని వారు ఇప్పుడు మొరుగుతున్నారు. పందికి పాండ్స్ వాసన తెలియదు. అలాగే ఈ వైసీపీ కుక్కలకు అభివృద్ధి అంటే ఏమిటో తెలియదు.

సన్న బియ్యం సన్నాసికి గుట్కా, పేకాట క్లబ్బులపై తప్ప ఏమీ అవగాహన లేదు. నా తల్లిని అసెంబ్లీ సాక్షిగా అవమానించాడు.

# మైనంపల్లికి ప్రత్యామ్నాయం!

(మొదటి పేజీ తరువాయి)

బుజ్జగించే యత్నాలు చేస్తూనే, పార్టీ గీత దాటి వ్యవహరిస్తే మాత్రం కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

### తెరపైకి కొత్తపేర్లు

మైనంపల్లి స్థానంలో ఇతరులకు టికెట్ కేటాయించేందుకు పార్టీ సన్నద్ధమవుతోందనే వార్తల నేపథ్యంలో కొత్త పేర్లు తెరమీదకు వస్తున్నాయి. మండలి సభ్యుడు శంభీపూర్ రాజు, పార్టీ మల్కాజిగిరి పార్లమెంటు ఇన్‌చార్జి మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్లు ప్రధానంగా పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. బీఆర్ఎస్ కార్మిక విభాగం నేత, జీహెచ్ఎంసీ డిప్యూటీ మేయర్ శ్రీలత భర్త మోతె శోభన్‌రెడ్డి, మాజీ ఎమ్మె ల్యే చింతల కనకారెడ్డి కోడలు విజయశాంతి పేర్లు కూడా చర్చకు వస్తున్నాయి. ముదిరాజ్ సామాజికవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే ఆకుల రాజేందర్ బీఆర్ఎస్‌ను వీడి బీజేపీలో చేరారు. ఆయనను తిరిగి పార్టీలోకి రప్పించి అభ్యర్థిగా ప్రకటించడంపైనా మంతనాలు జరుగుతున్నట్లు తెలిసింది.

### మైనంపల్లికి కాంగ్రెస్ ఆఫర్!

తిరుమల పర్యటనకు వెళ్లిన మైనంపల్లి ఇంకా స్థానిక కేడర్‌కు అందుబాటులోకి రాలేదు. ఆయన నియోజకవర్గానికి చేరుకున్న తర్వాత మల్కాజిగిరి వ్యవహారంలో కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది. కాగా తన కుమారుడి రాజకీయ భవిష్యత్తుకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న మైనంపల్లికి కాంగ్రెస్ ఓపెన్ ఆఫర్ ఇస్తున్నట్లు సమాచారం. మైనంపల్లికి మల్కాజిగిరి, ఆయన కుమారుడికి మెదక్ అసెంబ్లీ టికెట్లు ఇచ్చేందుకు సంసిద్ధతను వ్యక్తం చేసినట్లు తెలిసింది.

# లోకేశ్‌తో నాకు ప్రాణహాని

అమరావతి : టీడీపీ నేత నారా లోకేశ్ నుంచి తనకు ప్రాణహాని ఉందని ఏపీ చలనచిత్ర, టీవీ, నాటక రంగాభివృద్ధి సంస్థ చైర్మన్ పోసాని కృష్ణమురళి తీవ్ర ఆరోపణ చేశారు. అందుకోసమే తనపై పరువునష్టం దావా వేశారని.. ఈ కేసులో మంగళగిరి కోర్టుకు వెళ్లివచ్చే సమయంలో తనను హత్య చేసేందుకు కుట్ర పన్నారని ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. తాను చనిపోతే దానికి లోకేశే కారణమని ఇదే తన మరణ వాంగ్మూలంగా భావించాలన్నారు. దీనిపై పోలీసులకు కూడా ఫిర్యాదు చేస్తానని మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు. పోసాని ఇంకా ఏమన్నారంటే.. గతంలో లోకేశ్ నన్ను పార్టీలోకి రావాలని కోరారు. నేను నిబద్ధత కలిగిన నాయకుల వెంటే ఉంటానంటూ తిరస్కరించా. పైగా వారి అక్రమాలను ఎప్పటికప్పుడు నిలదీస్తున్నాను. అందుకే వాళ్లు నాపై కక్షగట్టారు. నేను ఎప్పుడో కంతేరులో లోకేశ్ భూములు కొన్నారని చెప్పానట. దానిని పట్టుకుని నాపై రూ.4 కోట్లకు పరువు నష్టం దావా వేశారు. రెండేళ్లు జైలుశిక్ష కూడా వేయిస్తారట. కంతేరులో హెరిటేజ్ పేరిట భూములు కొన్నది వాస్తవం కాదా? లోకేశ్ భూములు దోచేశారు.. కబ్జా చేశారనలేదే నేను. కొన్నారనే చెప్పాను. మీ కుటుంబ సభ్యులు కొంటే నీకు సంబంధం లేదా? మీ తల్లి, భార్య పేరు మీద ఉన్న ఆస్తులు ఎవరికి లోకేశ్ అల్‌ఖైదా అంటే లాడెన్ గుర్తొచ్చినట్లు.. హెరిటేజ్ అంటేనే చంద్రబాబు గుర్తొస్తారు. నిత్యం బూతులతో జపంచేసే లోకేశ్‌పై తాను పరువు నష్టం కేసువేస్తే 20 ఏళ్లు జైలులో ఉండాల్సి ఉంటుంది.

# కేసీఆర్ పాలనలో 88 వేల మంది రైతుల మృతి

**మేం రాగానే రూ.2 లక్షల రుణమాఫీ**

**4 వేల పెన్షన్.. 2లక్షల ఉద్యోగాలు**

**కేసీఆర్ పాలనపై తిరగబడదాం**

**కాంగ్రెసలోకి చేవెళ్ల బీఆర్ఎస్ నేతలు**

హైదరాబాద్, కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్రంలో 88 వేల మంది రైతులు చనిపోయారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. ఆరుగాలం శ్రమించి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కూడా కల్పించని పరిస్థితి నెలకొందన్నారు. మంగళవారం చేవెళ్ల నియోజకవర్గం శంకర్‌పల్లికి చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు రేవంత్‌రెడ్డి నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. వచ్చే ఎన్నికల్లో గెలిచేది, అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్సేనని, నెలకు రూ.4 వేల పెన్షన్ పథకాన్ని అమలు చేసి తీరుతుందని ప్రకటించారు. తెలంగాణ వస్తే బతుకులు బాగుపడతాయన్న కేసీఆర్..



వచ్చాక పేదల సంక్షేమాన్ని మరిచారన్నారు. దళితులకు భూములు పంచింది, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చింది కాంగ్రెస్ హయాంలోనేనని గుర్తు చేశారు. రాష్ట్ర సంపదను కేసీఆర్ తన కుటుంబ సభ్యులకు దోచిపెడుతున్నారని, హైదరాబాద్ చుట్టూ 10 వేల ఎకరాలను కేసీఆర్ కుటుంబం ఆక్రమించుకుందని, రూ.లక్ష కోట్లు సంపాదించుకుందని ఆరోపించారు. పావలా వడ్డీ, బంగారు తల్లి పథకాలను కేసీఆర్ సర్కారు అటకెక్కించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేస్తామని, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల ఖాళీలు భర్తీ చేస్తామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు రూ.5 లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఇల్లు కట్టుకునే ప్రతీ పేదవాడికి రూ.5 లక్షలు సాయం అందిస్తామని పునరుద్ఘాటించారు. మరోవైపు హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరం చేశానంటూ కేసీఆర్ గప్పాలు కొడుతూ.. నగరాన్ని గంజాయి, మత్తు పదార్థాలకు అడ్డాగా మార్చారని ఎక్స్ (ట్విటర్)లో రేవంత్‌రెడ్డి ఆరోపించారు. గతంలో సింగరేణి కాలనీలో, తాజాగా మీర్‌పేటలో ఆడబిడ్డలపై అఘాయిత్యాల కలచివేస్తున్నాయన్నారు. పోలీసు వ్యవస్థను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుని.. ప్రజల మాన ప్రాణాలను గాలికి వదిలేశారని ధ్వజమెత్తారు. ఇలాంటి పాలనపై తిరగబడదాం.. తరిమికొడదాం అని పిలుపునిచ్చారు.

# భవిష్యత్తు విభజనలపై మార్గదర్శకాలకే పరిమితం

న్యూఢిల్లీ: భవిష్యత్తులో రాష్ట్రాల విభజనకు సంబంధించి మార్గదర్శకాలు మాత్రమే ఇవ్వగలమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాజకీయ పరమైన అంశాల్లో తాము ఎందుకు జోక్యం చేసుకోవాలని ప్రశ్నించింది. ఏపీ విభజనకు సంబంధించి దాఖలైన పిటిషన్లలో రాజ్యాంగ పరమైన అంశాలు ఇమిడి ఉన్నాయని పేర్కొంది. ఒకట్రెండు అంశాలు రాజ్యాంగ ధర్మాసనం ముందు విచారణలో ఉన్నాయని గుర్తుచేసిన ధర్మాసనం.. ఆ అంశాలు ముందుగా తేలాల్సి ఉందని వ్యాఖ్యానించింది. విభజన జరిగి తొమ్మిదేళ్లు పూర్తయిందని, పిటిషన్లకు సంబంధించి ఇంకేం మనుగడలో ఉందని ప్రశ్నించింది. ఆంధ్రప్రదేశ్ విభజనకు సంబంధించి దాఖలైన 26 పిటిషన్లను జస్టిస్ ఎస్.రవీంద్రభట్, జస్టిస్ అరవిందకుమార్‌లతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారించింది. తెలంగాణకు చెందిన పోలవరం ముంపు మండలాలు ఏపీలో కలపడం సరికాదని, విభజన హామీలు అమలు చేయాలని బీజేపీ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి, ఏపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజుల తరఫు సీనియర్ న్యాయవాది నిరూప్‌రెడ్డి, న్యాయవాది శ్రావణ్‌కుమార్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. 1953, 1956ల్లో జరిగిన విభజన శాస్త్రీయంగా జరిగిందని, కానీ 2014లో జరిగిన ఏపీ విభజన అశాస్త్రీయంగా జరిగిందని చెప్పారు. అనంతరం మరో పిటిషనర్ మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ వాదనలు వినిపించారు. నిబంధనలు పాటించకుండానే విభజన: పార్లమెంటులో తగిన నిబంధనలు పాటించకుండానే విభజన ప్రక్రియ పూర్తి చేశారని ఉండవల్లి పేర్కొన్నారు. ఆర్టికల్ 100 ప్రకారం విభజన జరగలేదని, దీని ప్రకారం ప్రొసిడ్యూర్ ఫాలో కాలేదని, హెడ్ కౌంట్ చేయలేదని, వోటింగ్ పెట్టలేదని, కనీసం సభ్యులు ఎస్ లేదా నో చెప్పలేదని తెలిపారు. ఎంపీ అయినా తనను బయటకు పంపారని, విభజన ప్రక్రియ అశాస్త్రీయంగా జరిగిందనడానికి తానే ప్రత్యక్ష సాక్షినని అరుణ్‌కుమార్ తెలిపారు. అసెంబ్లీ చేసిన తీర్మానాన్ని పార్లమెంటు పరిగణించాలా లేదా అనేది తేలాల్సి ఉందన్నారు. ఈ మేరకు రాష్ట్రపతికి పంపిన విజ్ఞప్తిపై ఎలాంటి నిర్ణయం లేదన్నారు. ఈ దశలో ధర్మాసనం జోక్యం చేసుకోని రాజకీయ పరమైన అంశంలో తాము ఎందుకు జోక్యం చేసుకోవాలంటూ ప్రశ్నించింది.

కాగా తొలుత దాఖలు చేసిన పిటిషన్‌లో తమ అభ్యర్థన మార్చుకున్నామని అరుణ్‌కుమార్ ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. విభజన తర్వాత నష్టపోయిన ఏపీకి కేంద్రం సాయం అవసరముందన్నారు. దీంతో రాజ్యాంగ ధర్మాసనం వద్ద పెండింగ్‌లో ఉన్న ఆయా అంశాలు తేలిన తర్వాతే తాము నిర్ణయం తీసుకోగలమని పిటిషనర్లకు ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణ వాయిదా వేస్తున్నట్లు తెలిపింది.

# నోరు జారి.. క్షమాపణ కోరి

(మొదటి పేజీ తరువాయి)


ఎమ్మెల్సీ కవిత.. అర్వింద్‌కు రెండు, మూడుసార్లు గట్టిగానే సమాధానమిచ్చారు. మరోసారి ఇష్టమొచ్చినట్టు మాట్లాడితే నిజామాబాద్ చౌరస్తాలో చెప్పుతో కొడతానని హెచ్చరించారు. ఎక్కడ పోటీ చేసినా వెంటాడి మరీ ఓడిస్తానని స్పష్టం చేశారు. అయినా అర్వింద్ తీరు మారడం లేదు. అంతేకాదు.. ఎన్నికల్లో కారుకు ఓటేసినా, కాంగ్రెస్‌కు ఓటేసినా.. ఇంకా ఇతరులకు ఎవరికి వేసినా బీజేపీ పువ్వు గుర్తుకే పడుతుందని వ్యాఖ్యానించారు. ఎన్నికల వ్యవస్థపైనే అనుమానాలు కలిగేలా మాట్లాడిన అర్వింద్ తీరుపై సొంత పార్టీ నేతలే మండిపడుతున్నారు.

# ప్రపంచానికే వృద్ధి ఇంజన్‌గా భారత్

జొహానెసబర్గ్/వాషింగ్టన్, ఆగస్టు 22: ముమ్ముందు మొత్తం ప్రపంచ వృద్ధికే భారత్ ఒక ఇంజన్‌లా నిలుస్తుందని ప్రధాని మోదీ ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాఫ్రికాలో జరుగుతున్న బ్రిక్స్ బిజినెస్ ఫోరం లీడర్స్ సమావేశంలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. "మా ప్రభుత్వం ప్రత్యేక లక్ష్యంతో పనిచేసి దేశంలో సులభతర వ్యాపారాన్ని మరింతగా పెంచాం. త్వరలోనే 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించనుంది. ప్రస్తుతం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థ మావద్ద ఉంది" అని మోదీ స్పష్టం చేశారు. దక్షిణాఫ్రికాలో మంగళవారం ప్రారంభమైన బ్రిక్స్(బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా) దేశాల 15వ సదస్సు గురువారం వరకూ జరగనుంది. ఇందులో పాల్గొనేందుకు మంగళవారం జొహెన్‌సబర్గ్‌కు మోదీ చేరుకున్నారు. వాటర్‌క్లూఫ్ వాయుసేన స్థావరంలో మంగళవారం ల్యాండ్ అయిన భారత ప్రధానికి దక్షిణాఫ్రికా ఉపాధ్యక్షుడు పాల్ మషాటిలే స్వాగతం పలికారు. అనంతరం జొహానెసబర్గ్‌లో బ్రిక్స్ సదస్సు జరగనున్న శాండ్‌టన్ సన్ హోటల్‌కు చేరుకున్న మోదీకి సంగీత వాయిద్యాలు, భారత పతాకాలతో ప్రవాస భారతీయులు ఆహ్వానం పలికారు. వారిలో ఇద్దరు మహిళలు ఆయనకు రాఖీ కట్టడం విశేషం. అనంతరం నార్త్ రైడింగ్‌లో 14.5 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న స్వామినారాయణ్ ఆలయాన్ని ప్రధాని సందర్శించారు. కాగా.. ఈ సదస్సు ముగిసిన అనంతరం గ్రీస్‌లో ఒకరోజు పర్యటనకు ప్రధాని చేరుకుంటారు. వచ్చే నెల 7 నుంచి 10 వరకూ భారత్‌లో జరిగే జీ-20 సదస్సులో పాల్గొనేందుకు గాను అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ భారత్‌కు రానున్నారని శ్వేతసౌధ కార్యాలయం మంగళవారం తెలిపింది. వివిధ ప్రపంచ సమస్యలపై జీ20 భాగస్వామ్య దేశాలు చర్చిస్తాయని శ్వేతసౌధ ప్రెస్ సెక్రటరీ కరీన్ జీన్-పియరీ తెలిపారు.

# చందమామా.. చేర రామా!

(మొదటి పేజీ తరువాయి)



వాయిదా పడితే ఈ నెల 27న సాఫ్ట్ ల్యాండింగ్ కోసం ప్రయత్నిస్తామని ఇస్రో స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ డైరెక్టర్ నీలేశ్ దేశాయ్ చెప్పారు. పరిస్థితులన్నీ అనూకూలించి, సాంకేతికపరంగా సహకారం అందితే సురక్షితంగా ల్యాండింగ్ అవుతుంది. ల్యాండర్ మాడ్యూల్‌ను నిరంతరం క్షుణ్నంగా పరిశీలిస్తున్నామని, ప్రస్తుతం చక్కగా పనిచేస్తోందని ఇస్రో మంగళవారం వెల్లడించింది. ల్యాండింగ్‌కు రెండు గంటల ముందు అవసరమైన కమాండ్‌లను ల్యాండర్‌లో ఇస్రో అప్‌లోడ్ చేస్తుంది.

# నామినేటెడ్ పోస్టులో వికలాంగులకు రిజర్వేషన్ కల్పించాలి.




**ఆలేరు ఆగస్టు 22 సమ సమాజం:** ఆలేరు మండలం ఆలేరు పట్టణ కేంద్రంలో ఈరోజు వైఎస్ఆర్ గార్డెన్ లో ఆలేరు నియోజకవర్గ స్థాయిలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సదస్సు జరిగినది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షులు. సురపంగా ప్రకాష్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టులు వికలాంగులకు కేటాయించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ప్రవేశపెడుతున్న పథకాలు వికలాంగులకు అందరికీ అందడం లేదని వారి ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వంలో బడ్జెట్లో 5% కేటాయించకుండా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలు వికలాంగులకు ఏ విధంగా . చేర వేస్తారని వారి ప్రశ్నించడం జరిగింది. రాష్ట్రంలోని అందరూ వికలాంగులు కుటుంబాలకు 250 యూనిట్ల ఉచిత కరెంటును ఇవ్వాలని నిరుద్యోగుల వికలాంగులకు ఐదు లక్షల రూపాయల తో ప్రత్యేక పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. వికలాంగులందరికీ ఉచిత విద్యుత్ ప్రయాణ బస్సు పాస్ సౌకర్యం కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుం. ఉద్యోగ నియమాకాల్లో శరీర వికలాంగులు రోస్టర్ 10 లోపు తగ్గించేందుకు తెలంగాణ స్టేట్ సబర్డి నెట్ సర్వీస్ రూల్స్ ని సవరించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగుల జనాభా లెక్కల సమగ్ర కుటుంబం సర్వే ప్రకారం 10.48 లక్షలు ఏడు . ప్రస్తుతము 20 16 ఆర్పిడి చట్టం గుర్తించిన 21 రకాల వైకల్యాలు ప్రకారం మరియు తెలంగాణ డిస్టేడు స్టడీస్ ఇండియా రిపోర్టు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 43.02 లక్షల మందికి ఒకటికంటే ఎక్కువ వైకల్యాలు కలిగిన వారు వికలాంగులు ఉన్నారని పేర్కొంది అంటే రాష్ట్రం మొత్తంలో జనాభాలో వికలాంగుల జనాభా శాతం 12.02 దేశ సగటు కంటే తెలంగాణ ఎక్కువమందిలో వికలాంగులు ఉన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలి. వికలాంగుల జనాభాకు అనుగుణంగా సంక్షేమ పథకాల్లో వాటా 12.02 శాతానికి పెంచాలి. పెరిగిన జనాభాకు అనుగుణంగా హక్కులు సంక్షేమ పథకాల్లో విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అమలు కోసం పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేంద్ర జిల్లా కోశాధికారి బొల్లెపల్లి స్వామి జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత జిల్లా ఉపాధ్యక్షురాలు మధిర పద్మ. జిల్లా నాయకులు నాగయ్య. ఆవాజ్ జిల్లా కార్యదర్శి ఇక్బాల్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌలు. ఆలేరు మాజీ సర్పంచ్ ఆకవరం మోహన్ రావు రైతు సంఘం నాయకులు బొమ్మ కంటి లక్ష్మీనారాయణ డివైఎఫ్ఐ నాయకులు చిన్న రాజేష్ గణేష్ బండ శ్రీనివాస్ దాసు దాస్య శం. దాసి శంకర్ విజయ జ్యోతి అందాలు తదితరులు పాల్గొన్నారు. అండాలు తదితరులు పాల్గ వర్ణం ఉపేంద్ర జిల్లా కార్యదర్శి తదితరులు పాల్గొన్నారురకాల వైకల్యాలు ప్రకారం అన్ని ప్రభుత్వం గతంలో ప్రకటించింది

# బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తి చేస్తారు?

**బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్**

**అన్ని పార్టీలు బీసీలకు 70 అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని డిమాండ్**

**హైదరాబాద్ ఆగస్టు 22/సమ సమాజం:**బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టను పూర్తి చేయడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తిగా విఫలమయ్యారని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నారాయణఖేడ్ పట్టణంలో మంగళవారం బహుజన శక్తి ప్రదర్శనకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.నారాయణఖేడ్ ప్రాంతంలో సాగునీరు అందక వేలాది మంది వలసలు వెళ్తున్నారని అన్నారు.బసవేశ్వర లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శిలాఫలకాలకే పరిమితమైందని విమర్శించారు. జనాభాలో కేవలం ఒక్క శాతం ఉన్న వెలమ సామాజిక వర్గానికి కేసీఆర్ 11 ఎమ్మెల్యే స్థానాలు కేటాయించి,జనాభాలో ఉన్న 60 శాతం ఉన్న బీసీలకు కేవలం 23 అసెంబ్లీలు మాత్రమే కేటాయించడం అన్యాయమన్నారు.రాష్ట్రంలో బీసీలకు జనాభా ప్రాతిదికన 70 అసెంబ్లీ స్థానాలు కేటాయించే ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు. గోదావరి జలాలను తన ఫామ్ హౌస్ కు మళ్ళించడం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ కొండపోచమ్మ ప్రాజెక్టు నిర్మించుకున్నారు తప్ప, నారాయణఖేడ్ ప్రాంతానికి సాగునీరు అందించడంలో ఘోరంగా విఫలమయ్యారని విమర్శించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి కొట్లాడింది బహుజనులు అయితే అధికారం దక్కింది మాత్రం కల్వకుంట్ల కుటుంబానికేనని ఆరోపించారు.రాష్ట్రంలో మెజారిటీ ప్రజలకు రాజ్యాధికారం అందించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. హైదరాబాద్ నగరంలో బస్సుకోసం అర్ధరాత్రి రోడ్డుపై నిలబడితే గిరిజన మహిళ లక్ష్మిని ఎల్బీనగర్ పోలీసుల థర్డ్ డిగ్రీ ప్రయోగించి లాఠీలతో చితకబాదారన్నారు. కేసీఅర్ కూతురు కవిత డిల్లీ మద్యం కుంభకోణంలో రూ.100 కోట్లు ముడుపులు చెల్లిస్తే ఈడీ అధికారులు ఆమె ఇంటికి వెళ్ళి రాచమర్యాదలతో విచారించారని ఆరోపించారు.ఖదీర్ ఖాన్, మరియమ్మ లను దొంగతనం చేశారనే అనుమానంతో పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి,థర్డ్ డిగ్రీ చేయడం వల్లనే లాకప్ డెత్ లు అయ్యారన్నారు. పోలీసులు కేవలం బహుజనుల మీదనే దాడులకు పాల్పడుతున్నారు. హైదరాబాద్ పాత బస్తీకి చెందిన షేక్ సయీద్ బావజీర్ తన హత్యకు ముందే హెూం మంత్రికి మహమూద్ అలీకి ఫోన్ ద్వారా హంతకులపై ఫిర్యాదు చేసిన అతని ప్రాణాలను కాపాడడంలో హెూంమంత్రి, పోలీసులు విఫలపమయ్యారన్నారు. బీఅర్ఎస్ పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తక్షణమే హెూంమంత్రిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.పట్టణంలో నిర్వహించిన భారీ ర్యాలీకి వేలాది మంది బహుజనులు కదం




తొక్కారు. ర్యాలీకి ముందు భవానీ మందిర్ లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మొదలైన ర్యాలీ డా.బి.అర్.అంబేద్కర్ చౌక్,ఛత్రపతి శివాజీ చౌక్ మీదుగా రెహమాన్ గార్డెన్ ఫంక్షన్ హాల్ వరకూ కొనసాగింది.ఈ సభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాయిని ఈశ్వర్,జిల్లా ఇంచార్జీలు ప్రేమ్ కుమార్, మోహన్,జిల్లా అధ్యక్షులు నటరాజ్,ప్రధాన కార్యదర్శి మల్లేశ్ గౌడ్,అసెంబ్లీ ఇంచార్జ్ పండరి, భీమయ్య, నియోజకవర్గ అధ్యక్షులు అశోక్,ప్రధాన కార్యదర్శి డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు గుండెపై చెదరని సంతకం

అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ముందుకు సాగుతుండగా గోరంత సమస్యలను కొండంతగా విష ప్రచారం చేయడం కొంత మందికి అలవాటుగా మారింది. మనం మంచి చేస్తున్నాము కదా..చెడు చెప్తే అయ్యేదేమున్నది అనుకుంటే మనం పప్పులో కాలేసినట్టే. 'చెడుతో సమాంతరంగా మంచిని కూడా ప్రచారం చేస్తూనే ఉండాలి' అంటారు మన రాజ్యాంగ నిర్మాత డా? బీఆర్ అంబేద్కర్. తెలంగాణ అభివృద్ధి సంక్షేమాన్ని యావత్తు భారతం కీర్తిస్తుంటే, తెలంగాణలోని కొంత మంది పనికట్టుకొని అధికారం కోసం అర్రులు చాస్తూ విమర్శలు చేస్తున్నారు. కానీ తెలంగాణలో వందేండ్లలో జరగని అభివృద్ధి పదేండ్లలో జరిగిందన్నది వాస్తవం. ఎత్తైన దక్కన్ పీఠభూమిలో ఉన్న తెలంగాణ రాష్ట్రానికి ఘన చరిత్ర ఉన్నది. తెలంగాణను మౌర్యులు, శాతవాహనులు, బాదామి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కాకతీయులు, ఢిల్లీ బహుమనీ సుల్తాను లు, గోల్కొండ సుల్తానులు, అసఫ్ జహీ రాజవంశస్తులు పాలించారు. 1948వరకు హైదరాబాద్ రాజ్యం అభివృద్ధిలో ఆదర్శంగా నిలిచింది. చివరి నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ ప్రపంచంలో అత్యంత ధనికుడిగా పేరుగాంచారు. అప్పట్లోనే రూ.660 కోట్ల సంపదతో ప్రపంచం లోనే కుబేరుడుగా టైమ్స్ మాగజైన్ ప్రచురించింది. తెలంగాణలో కాకతీయుల, నిజాం నవాబుల కా లంలోనే కరువు, కాటకాల నివారణకు చెరువులు, కుం టలు తవ్వారు. వారి హయాంలోనే కాకతీయుల కళాతోరణం, వెయ్యి స్తంబాల గుడి, రామప్ప దేవాలయం, చార్మినార్, గోల్కొండ కోటలతో పాటు దేవాలయాలు, ఉస్మానియా ఆసుపత్రి, హుస్సేన్‌సాగర్, నిజాం సాగర్, రైల్వేలైన్లు, అద్భుతమైన భవనాల నిర్మాణాలు చేశారు. హైదరాబాద్ రాష్ట్రం భారతదేశంలో విలీనం కాకముం దు..ఎంతో అభివృద్ధి చెందిన రాజ్యంగా ఖ్యాతి గాంచింది. నిజాం నవాబు పాలనలో ఉన్న హైదరాబాద్ ఆర్థికంగా బలమైన రాజ్యంగా ఉండేది. నిజాం నవాబు హయాంలో అభివృద్ధి గాంచిన హైదరాబాద్ రాష్ట్రం ఆంధ్రప్రదేశ్‌లో విలీనమైన తర్వాత పాలకుల నిర్లక్ష్యంతో వెనుకబాటుకు గురైంది. ఆనాడు నవాబులు, కాకతీయులు చేసిన అభివృద్ధే మొన్నటి వరకు కనిపించేది. ఈక్రమంలో తెలంగాణ కోసం పోరాటం సాగించి సాధించిన తెలంగాణలో 2014లో అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమంలో తెలంగా ణను దేశంలోనే నెంబర్1 గా నిలిపారు. తెలంగాణ వస్తే కారు చీకట్లే..కరెంటు ఎక్కడి నుండి తెచ్చుకుంటారు..మీకు పాలన చేత కాదు..ఇలా ఒకటేమిటి పోతూ పోతూ సమైక్య పాలకులు ఇక్కడి ప్రజల్లో ఆందోళన, అలజడి రేపుతూ వెళ్లారు. కేసీఆర్ ముఖ్యమంత్రి కాగానే మొదట్లోనే చెప్పారు. ఏడాదిపాటు కరెంటు కష్టాలు ఉంటాయని, తర్వాత మూడు నాలు గేండ్లలో 24గంటల కరెంటు సరఫరా చేసుకుంటామని. అన్నట్టుగానే నేడు 24 గంటల కరెంటు సరఫరా చేస్తూ సరికొత్త చరిత్ర సృష్టించారు కూడా. తెలంగాణలో సాగునీటి వసతి లేకపోవడంతో వర్షాధారంగా, బోరుబావుల ఆధారంగా ఎక్కువగా సాగుచేసేవారు. సాగు నీటి వసతి లేకపోవడంతో..వానా కాలం పంటలే ఎక్కువగా సాగు చేసేవారు. తెలంగాణ లో నూటికి 95 శాతం చిన్న కమతాలు ఉన్న రైతులే కావడంతో వారికి వ్యవసాయంతో ఆమ్దాని తక్కువే. వ్యవసాయమే ఆధారం కావడంతో సాగు చేస్తేనే..పంట పండితేనే సంసారం సాగే అవకాశాలుండేవి. పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారులను ఆశ్రయించడం, పాస్ బుక్‌లను, పెయ్యి మీదున్న బంగారు, వెండి ఆభరణాలను కుదువపెట్టి మరీ డబ్బులు తెచ్చుకునేవారు.. మనం పవిత్రంగా భావించే తాళిని సైతం వ్యాపారుల వద్ద కుదువ పెట్టుకొని పెట్టుబడులు సమకూర్చుకున్న రైతుల దయనీయ జీవితాలు పల్లె పల్లెన కనిపిస్తుండేవి. ఆ చీకటిని చీల్చుకుంటూ వచ్చే ఉషోదయపు వెలుగులా తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుకు అండ గా నిలుస్తున్నారు. 5 ఏండ్ల క్రితం ప్రారంభించిన రైతు బంధు పథకం రైతులకు కొండంత అండగా నిలిచింది. రైతు బంధు ద్వారా తెలంగాణలో 61.49 లక్షల మంది రైతులకు రూ. కోట్లు వెచ్చిస్తున్నారు. అలాగే వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ. తెలంగాణ రాకముందు పంటలు పండక, అప్పులు పెరిగి రైతులు ఆత్మహత్య చేసుకున్న సందర్భాలు అనే కం. ఆత్మ హత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు నా టి ప్రభుత్వాలు రూ.1.50 లక్షల పరిహారం అందించడానికి నానా కొర్రీలు పెట్టేవి. సీఎం కేసీఆర్ రైతు కుటుంబాలకు అండగా ఉండటానికి పక్కా ప్రణాళికతో దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు బీమా పథకాన్ని ప్రారంభించారు. రైతు మరణిస్తే వారం రోజుల్లో నామినీకి రూ.5లక్షల బీమా వచ్చే విధంగా ఎల్ఐసీతో చారిత్రక ఒప్పందం కుదుర్చుకున్నారు. ధరణితో అధికారుల చుట్టూ తిరుగకుండానే నయాపైసా ఖర్చు లేకుండాభూమి పట్టా చేసుకునే వీలు కలిగింది. తెలంగాణకు వరప్రదాయినిగా కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ జిల్లాలకు సా గు, తాగునీటి అవసరాలకు వర ప్రదాయనిగా మారిం ది.ప్రాజెక్టు ద్వారా 40 లక్షల ఎకరాలకు సాగు నీరందుతున్నది. పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయితే 12లక్షల ఎకరాలకు సాగునీరు అందనున్నది. రైతు సమస్యలను చర్చించి పరిష్కరించడానికి రైతు సమన్వయ సమితీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం వారికోసం 2,638 రైతు వేదికలను నిర్మించింది.



## ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన బి.ఆర్. ఎస్ నాయకులు

**అడ్డగూడూర్ :సమ సమాజం:** తుంగతుర్తి నియోజకవర్గ %మీూా% అభ్యర్థి గా మూడోసారి ఎన్నికైన సందర్భంగా డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ గారిని హైదరాబాద్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన అడ్డగుడూర్ మండల జడ్పీటీసీ శ్రీరాముల జ్యోతి అయోధ్య , %దీ=ూ% పార్టీ అధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ దర్శనాల అంజయ్య ,%జూఖఎం% చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు ,మాజీ మార్కెట్ చైర్మన్ లిమహేంద్ర నాథ్ ,అడ్డగుడూర్ సర్పంచ్ బాలెంల త్రివేణి దుర్గయ్య ,మాజీ ఎంపీటీసీ పులపెల్లి జనార్దన్ రెడ్డి అడ్డగుడూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నాగులపల్లి దేవగిరి ,చిర్రాగూడూర్ సర్పంచ్ కమ్మంపటి పరమేష్ ,అడ్డగుడూర్ %దీ=ూ% యువ నాయకులు బాలెంల నరేందర్ బాలెంల బాబుమహాజన్, మేకల జగన్' బాలెంల అరవింద్, శ్రీరాముల ప్రదీప్, అసర్ల మహేందర్, చిపూరి అనిల్, గూడెపు పరమేష్,వార్డు మెంబర్ బాలెంల నరేష్,నిరటి పరుశరాములు, గిరి,తదితరులు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే అరూరి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**వరంగల్ ఆగస్టు 22: సమ సమాజం:**వర్ధన్నపేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వన మూడవ సారి నియమితులైన అరూరి రమేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి,పూల బోకే అందించి శుభాకాంక్షలు తెలిపిన ఖిలా వరంగల్ సొసైటి డైరెక్టర్ నోముల షణ్ముఖ రెడ్డి,43వ డివిజన్ అధ్యక్షుడు జన్ను భరత్

## బి ఆర్ ఎస్ పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ సీట్లలో దళితులకు అన్యాయం




**ఆలేరు ఆగస్టు 22 సమ సమాజం:** ఆలేరు నియోజకవర్గంలో ఆలేరు పట్టణ కేంద్రంలో. బి ఆర్ ఎస్ . పార్టీ ప్రకటించిన 115 అసెంబ్లీ సీట్లలో దళితులకు అన్యాయం జరుగుతుందని వైయస్సార్ తెలంగాణ సిపి పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గ్యార నరేష్ ఈరోజు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దళితులకు జనాభా దామాషా ప్రకారం టికెట్లు కేటా పూర్తిగా అన్యాయం జరిగిందని అన్నారు కాబట్టి రేపు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీని ఓడిస్తామని డిమాండ్ చేశారు దళిత బంధ దళాలను ఆవేదన వ్యక్తం చేశారు దళితులు బాగుపడాలని కోరుకుంటూ దళిత బంధు పథకం నేరుగా లబ్ధిదారులకు ఇవ్వాలని కోరుకుంటున్నాను అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొంపెల్లి సందీప్ బంద్రు ఆంజనేయులు షేక్ జానీ మియా నవీన్ గ్యార సంతోష్ ప్రసాద్ విష్ణు తదితరులు పాల్గొన్నారుయించకుండా దళిత సామాజిక వర్గానికి

## ముఖ్యమంత్రిని కలిసిన కోరుట్ల ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, డాక్టర్ కే.సంజయ్

**జగిత్యాల, సమ సమాజం::**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను కోరుట్ల శాసనసభ్యులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే తనయుడు కోరుట్ల నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కుమార్ లు మంగళవారం హైదరాబాద్ లోని ప్రగతి భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి కోరుట్ల నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే అవకాశం కల్పించిన సందర్భంగా డాక్టర్ కే.సంజయ్ కుమార్ సీఎం కేసిఆర్ ను కలిసి పుష్ప గూచ్చం అందజేసి ధన్యవాదాలు తెలిపారు.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in